క్లుప్తంగా

ఘనంగా సత్యనారాయణ వ్రతం

బి.కోడూరు : మండలంలోని దంతెలపల్లె గ్రామ సమీపాన వెలసి ఉన్న ఆశ్రమంలో, మేకవారిపల్లె గ్రామ సమీపాన గల అఖిలాండకోటి బ్రహ్మానంద ఆశ్రమంలో శనివారం మాఘశుద్ధ పౌర్ణమి సందర్భంగా సామూహిక సత్యనారాయణ వ్రతాన్ని ఘనంగా నిర్వహించారు. దంతెలపల్లె వద్ద గల ఆశ్రమంలో వేదపండితులు అమరనాథశర్మ (బుజ్జిస్వామి), మేకవారిపల్లె గ్రామ సమీపాన గల అఖిలాండకోటి బ్రహ్మానంద ఆశ్రమంలో వినయ్‌స్వామిల ఆధ్వర్యంలో సత్యనారాయణ వ్రతాన్ని ఘనంగా నిర్వహించారు. చుట్టుపక్కల గ్రామాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని పూజలు నిర్వహించి వ్రతాన్ని ఆచరించారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్యంగా దంతెలపల్లె గ్రామ సమీపాన ఉన్న ఆశ్రమంలో మధ్యాహ్నం, రాత్రి అన్నదానం నిర్వహించారు.

నేడు సైన్స్ టాలెంట్ టెస్ట్

ప్రొద్దుటూరు కల్చరల్ : స్థానిక శ్రీవెంకటేశ్వర డిగ్రీ కాలేజీలో 10వ తరగతి విద్యార్థులకు ఆదివారం ఉదయం 9.30 గంటలకు సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించనున్నట్లు సర్ సీవీ రామన్ జిల్లా కన్వీనర్ విజయమోహన్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ప్రొద్దుటూరు డివిజన్ పరిధిలోని ప్రభుత్వ, జెడ్పీ, మున్సిపాలిటీ, ఎయిడెడ్ పాఠశాలల 10వ తరగతి విద్యార్థులకు భౌతిక శాస్త్రంలో 50 మార్కులు, జీవవ శాస్త్రంలో 50 మార్కులు మొత్తం 100 మార్కులకు పరీక్ష ఉంటుందని ఆయన పేర్కొన్నారు. విజేతలకు తెలుగు, ఇంగ్లిషు మీడియంలకు వేర్వేరుగా ప్రథమ బహుమతి రూ.3 వేలు, ద్వితీయ బహుమతి రూ.2 వేలు, తృతీయ బహుమతి రూ.1000, కన్సొలేషన్ బహుమతి రూ.500, పాల్గొన్న ప్రతి ఒక్కరికి ప్యాడ్, పెన్ను అందిస్తామని వివరించారు.

నేడు వాటర్ ప్లాంట్ ప్రారంభం

చాపాడు : మండల పరిధిలోని మొర్రాయిపల్లె గ్రామంలో నూతనంగా నిర్మించిన శుద్ధినీటి వాటర్ ప్లాంట్‌ను ఆదివారం ఉదయం ప్రారంభించనున్నట్లు సర్పంచ్ శ్రీనివాసులరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి, అటవీశాఖ కార్పొరేషన్ చైర్మన్ దేవేందర్‌రెడ్డి హాజరు కానున్నారని, ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని సర్పంచ్ కోరారు.

అన్నదానం

ప్రొద్దుటూరు కల్చరల్ : శ్రీపాద వల్లభ సేవా సంఘం ఆధ్వర్యంలో పౌర్ణమి సందర్భంగా శనివారం స్థానిక నందిని క్లాత్ మార్కెట్ సమీపంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సుమారు 400 మంది అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నట్లు సంఘం ప్రతినిధులు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీపాదవల్లభ సేవా సంఘం సభ్యులు చింతకుంట జయచంద్ర, చక్రపాణి, బాలు, శ్రీనివాసులు, విక్రమ్, వేణు, బాలకృష్ణ, రాఘవేంద్ర, గుప్తా తదితరులు పాల్గొన్నారు.

రాజుపాళెం డీటీగా మనోహర్‌రెడ్డి

రాజుపాళెం : రాజుపాళెం మండల డిప్యూటీ తహసీల్దార్‌గా మనోహర్‌రెడ్డి శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ డిప్యూటీ తహసీల్దార్‌గా పని చేస్తున్న వెంకటసాయినాథరెడ్డి ప్రొద్దుటూరుకు బదిలీకాగా, అక్కడ పని చేస్తున్న డీటీ మనోహర్‌రెడ్డి రాజుపాళెంకు వచ్చారు. ఈ సందర్భంగా డీటీ మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తానని తెలిపారు. అనంతరం మండల ఇన్‌చార్జి ఆర్‌ఐ అశోక్, వీఆర్‌ఓలు ఆయనను కలిశారు.

అమృతానగర్‌లో మౌలిక వసతులు కల్పించాలి

ప్రొద్దుటూరు : స్థానిక రాజీవ్ సర్కిల్‌లో సీపీఎం ఆధ్వర్యంలో శనివారం మండలంలోని అమృతానగర్‌లో మౌలిక వసతులు కల్పించాలని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీపీఎం పట్టణ కార్యదర్శి సత్యనారాయణ మాట్లాడుతూ 2008, 2018లో ప్రభుత్వం పేదలకు అమృతానగర్‌లో ఇళ్ల పట్టాలు ఇచ్చిందన్నారు. అక్కడ మౌలిక వసతులైన రోడ్లు, కరెంటు, మంచినీళ్ల వసతి కల్పించాలని, ఇళ్లకు రుణాలు మంజూరు చేయాలని కోరుతున్నా అధికారులు పట్టించుకోలేదన్నారు. కొందరు ఆ స్థలాలకు దొంగ పట్టాలు సృష్టించి అమ్ముకుంటున్నారని, వారిపై కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మధు, వెంకటేష్, హసీనా, పుష్పలత, మల్లిక, భాను, గోవిందమ్మ, శంషాద్, షకీలా, సరస్వతి, సుబ్బమ్మ, జయమ్మ, అరుణకుమారి, చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు

చాపాడు : రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకుని తాగునీటి సమస్యలు తలెత్తకుండా నిబంధనలకు వ్యతిరేకంగా ఉన్న కుళాయిలను తొలగించాలని గ్రామ సర్పంచ్ ఓబులేసు, పంచాయతీ కార్యదర్శి సుధాకర్ అన్నారు. మండలంలోని చియ్యపాడు గ్రామంలో గత కొన్ని రోజులుగా మంచినీటి సమస్య తలెత్తడంతో ట్యాంకర్ల ద్వారా గ్రామంలో నీటి సరఫరా చేశారు. ఈ క్రమంలో శనివారం సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి, గ్రామ సచివాలయ సిబ్బంది గ్రామంలో తాగునీటి అవసరాలు కాకుండా ఇతర అవసరాలకు వేసుకున్న కుళాలను తొలగించాలన్నారు. నిబంధనల మేరకూ కుళాయిలను ఉంచుకోవాలని లేకుండా తాగునీటి సమస్య తలెత్తుతుందన్నారు. ఇప్పటికే పలువురు మొక్కల పెంపకం , ఇతర అవసరాలకు వేసుకున్న కుళాయిల కారణంగా నీటి పూర్తి స్థాయిలో అందడం లేదన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తీసుకుంటామని సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి హెచ్చరించారు. అనంతరం గ్రామంలో తిరిగి నిబంధనలకు వ్యతిరేకంగా ఏర్పాటు చేసుకున్న కుళాయిలను గుర్తించి వాటిని తొలగించాలని నోటీషులు జారీ చేశారు.

ఫ్యాన్ గుర్తుపై ఓటు.. సంక్షేమానికి రూటు


కలసపాడులో ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్సీ డీసీగోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ


ఇంటింటికీ తిరిగి ఓట్లు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ సుధ

- కలసపాడులో ఎన్నికల ప్రచారం ప్రారంభం
- ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ

కలసపాడు : ప్రజలందరూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేస్తే సంక్షేమానికి బాట వేసుకున్నట్లేనని ఎమ్మెల్సీ డీసీ గోవిందరెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ సుధ పేర్కొన్నారు. శనివారం మండల కేంద్రమైన కలసపాడులో కోతి సమాధి నుంచి కొబ్బరికాయ కొట్టి ఎన్నికల ప్రచారం ప్రారంభించారు. పోస్టాఫీసువీధి, పత్తివీధి, ఆర్యవైశ్య బజార్, పోలేరమ్మచేను వీధులలో ఇంటింటికీ తిరిగి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేయాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో అందరూ ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి జగనన్నను రాష్ట్రానికి మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. జగనన్న ఎన్నికల్లో ఇచ్చిన హామీలను 99 శాతం అమలు చేశారని గుర్తు చేశారు. పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించారన్నారు. జగనన్న ముఖ్యమంత్రి అయితేనే మరోసారి మనకు ఇప్పుడు వస్తున్న పథకాలన్నీ వస్తాయని తెలిపారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ యువ నాయకులు ఆదిత్యరెడ్డి, పీఆర్‌ఆర్‌డీ ప్రభుత్వ సలహాదారు నాగార్జునరెడ్డి, ఏపీ ఫుడ్ కమిషన్ చైర్మన్ చిత్తావిజయప్రతాప్‌రెడ్డి, బద్వేలు మార్కెట్‌యార్డు మాజీ వైస్‌చైర్మన్ కె.రమణారెడ్డి, బద్వేలు మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి, వైస్ చైర్మన్ గోపాలస్వామి, నియోజకవర్గ అధికార ప్రతినిధి ఎస్.వెంకటేశ్వర్లు, డీఎల్‌డీఏ చైర్మన్ మాధవరెడ్డి, ఏపీ టూరిజం డైరెక్టర్ పోకలరామకృష్ణారెడ్డి, పోరుమామిళ్ల, బి.కోడూరు జెడ్పీటీసీలు ముత్యాలప్రసాద్, దావీదు, పోరుమామిళ్ల మాజీ జెడ్పీటీసీ శారదమ్మ, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు అంకనగురివిరెడ్డి, సూదారామకృష్ణారెడ్డి, సుదర్శన్, పురుషోత్తంరెడ్డి, నారాయణ యాదవ్, పులివీరారెడ్డి, చిత్తారాజశేఖర్‌రెడ్డి, రాంబాబు, కాతాసుబ్బారెడ్డి, సింగరయ్య తదితరులు పాల్గొన్నారు.

నేత్రపర్వంగా సీతారామ, శివపార్వతుల కల్యాణం


సీతారామ, శివపార్వతుల కల్యాణం నిర్వహిస్తున్న దృశ్యం

బద్వేలు అర్బన్ : పట్టణంలోని దిగువబ్రాహ్మణ వీధిలో వెలసిన శ్రీ కాశీవిశ్వనాథ స్వామి, కోదండరామస్వామి, అభయాంజనేయస్వామి దేవస్థానం వార్షికోత్సవం సందర్భంగా శనివారం ఒకే వేదికపై ఏక కాలంలో నిర్వహించిన సీతారామ, శివపార్వతుల కల్యాణం నేత్రపర్వంగా సాగింది. స్వామివార్ల ఉత్సవ విగ్రహాలను అలంకరించి కల్యాణ వేదికపైకి చేర్చి శాస్త్రోక్తంగా కల్యాణం జరిపించారు. మధ్యాహ్నం నుంచి భక్తులకు ఆలయ కమిటీ వారు భారీ అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం పూలంగా సేవ, ఏకాంతసేవ నిర్వహించారు. కార్యక్రమంలో ప్రముఖ వేద పండితులు కనుమళ్ల సత్యనారాయణ శర్మ, మారుతిసేవాసమితి ట్రస్ట్, భజనమండలి సెక్రటరీ ఆవుల శ్రీనివాసరావు, ఆలయ ప్రధాన అర్చకులు చిట్టిస్వామి, ఇతర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

మండల పరిషత్ నిధులు కేటాయించండి


మాట్లాడుతున్న ఎంపీడీఓ అమాన్ ఉల్లాఖాన్

అట్లూరు : మండల పరిషత్ నిధులు ఎంపీటీసీల పరిధిలోని అభివృద్ధి పనులకు త్వరిత గతిన కేటాయించాలని మండల ఉపాధ్యక్షుడు రాజఓలు సుబ్బారెడ్డి పేర్కొన్నారు. మండల కేంద్రమైన అట్లూరు స్త్రీశక్తి భవనంలో శనివారం మండల సర్వసభ్య సమావేశం ఎంపీడీఓ అమాన్ ఉల్లాఖాన్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో మండల అధికారులు శాఖల వారిగా వారు చేపట్టిన, చేపట్టబోయే పనుల వివరాలను వివరించారు. అనంతరం మండల ఉపాధ్యక్షుడు లేచి మండల గ్రాంటును ఎంపీటీసీ సభ్యులకు సమానంగా కేటాయిస్తే పనులు చేపట్టడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షురాలు పొత్తపి రమాదేవి, జడ్పీటీసీ సభ్యురాలు అందూరు నరసమ్మ, తహసీల్దారు వేణుగోపాల్, ఈఓపీఆర్డీ శివప్రసాద్, ఏఈలు సుధాకర్‌రెడ్డి, సత్యబాబు, వెంకటేష్, విజయ్‌కుమార్, వ్యవసాయ అధికారి రామకృష్ణయ్య, ఎంఈఓ విలియంరాజు, ఏపీఎం సురేష్‌బాబు, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ విజయమ్మ, ఎంపీటీసీ సభ్యులు, కోఆప్షన్ సభ్యుడు, సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేశాం


రోడ్డు పనులకు భూమి పూజ చేస్తున్న ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

దువ్వూరు : ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేశామని ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘురామిరెడ్డి తెలిపారు. శనివారం మండలంలోని పెద్దబాకరాపురం గ్రామం నుంచి జిల్లెల్ల వరకు రూ.35 లక్షలతో నిర్మిస్తున్న తారు రోడ్డు పనులకు ఎమ్మెల్యే భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ఈ గ్రామానికి వచ్చినప్పుడు ప్రజలు మా గ్రామానికి వచ్చే రోడ్డు గుంతలు పడి చాలా అధ్వానంగా ఉందని, రాకపోకలకు చాలా ఇబ్బందిగా ఉందని, రోడ్డును బాగు చేయించాలని కోరారన్నారు. వారి విజ్ఞప్తి మేరకు ఆర్‌అండ్‌బీ ద్వారా రోడ్డును మంజూరు చేయించి పనులను ప్రారంభించామన్నారు. అభివృద్ధే లక్ష్యంగా సీఎం జగన్ పనిచేస్తున్నారని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి మాటను నెరవేరుస్తున్నామన్నారు. ప్రతి సచివాలయం పరిధిలో రూ.కోటితో అభివృద్ధి పనులు చేశామన్నారు. ప్రజల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి, వాటి ద్వారా కోట్ల రూపాయలు వారి ఖాతాల్లో జమ చేశామన్నారు. ఇంత స్థాయిలో అభివృద్ధి జరుగుతున్నా ప్రతిపక్షాలకు కనపడకపోవడం.. వారు కళ్లకు గంతలు కట్టుకున్నారని, పచ్చ కామెర్లకు లోకమంతా పచ్చగా కనపడుతుందన్న చందంగా ప్రతిపక్షాల పరిస్థితి ఉందని విమర్శించారు. త్వరలోనే రోడ్డు పనులను పూర్తి చేసి ప్రారంభిస్తామని, మీ గ్రామానికి రోడ్డు మంజూరు చేసి మాట నిలబెట్టుకున్నానని తెలిపారు. వచ్చే ఎన్నికల్లో ఓట్లు వేసి మీ మాటను నిలబెట్టుకోవాలని గ్రామస్తులను ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కానాల జయచంద్రారెడ్డి, జిల్లెల్ల సర్పంచ్ నల్లగట్ల లక్ష్మిరెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు బొగ్గుల కామాక్షి రెడ్డి, గుద్దేటి కొండారెడ్డి, ఆలమూరు శివశంకర్‌రెడ్డి, వీవీ స్వామి, సంగన హరినాథరెడ్డి, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ చిరాకి బాషా, ఆర్‌అండ్‌బీ ఈఈ నరసింహారెడ్డి, డీఈ కంబగిరి, ఏఈ రజియా బేగం తదితరులు పాల్గొన్నారు.

పేదల కోసమే సంక్షేమ పథకాలు


దివ్యాంగునికి కరపత్రం ఇస్తున్న ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి

ప్రొద్దుటూరు : పేదల కోసమే ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి పేర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డు కౌన్సిలర్ రాగుల శాంతి ఆధ్వర్యంలో శనివారం ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి, ఆయన సతీమణి, 26వ వార్డు కౌన్సిలర్ రాచమల్లు రమాదేవి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు దంపతులు ఇంటింటికి వెళ్లి ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డితోపాటు తనను గెలిపించాలని కోరారు. ఈ ప్రాంతంలోని ఎస్సీ సోదరులందరూ పార్టీ కోసం విశేషంగా కృషి చేస్తున్నారన్నారు. ప్రత్యేకించి వారికి ఎలాంటి పదవులు లేకపోయినా కేవలం అభిమానంతో పార్టీ విజయానికి పనిచేస్తున్నారని తెలిపారు. నియోజకవర్గంలో 24 వేల మంది పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వడంతోపాటు ఇళ్లు నిర్మిస్తున్నామన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ఇళ్ల పట్టాలను చరిత్రలో తొలిమారు రిజిస్ట్రేషన్ చేయించి ఇవ్వడం జరుగుతోందన్నారు. పట్టణంలో తాగునీటి సమస్యను పరిష్కరించామని, సిమెంటు రోడ్లు, కాలువలు నిర్మించామన్నారు. 100 అడుగుల జాతీయ జెండాను ఏర్పాటు చేశామని, పార్కులను అభివృద్ధి చేశామని వివరించారు. 8వ వార్డులో రూ.24 కోట్ల సంక్షేమ పథకాలు మంజూరయ్యాయని, రూ.కోటితో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. ప్రజలందరూ జగనన్నను గెలిపించాలని ఏకపక్ష తీర్పు ఇవ్వబోతున్నారన్నారు. నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజల కోసం పనిచేయాలని కోరారు. ఇక్కడ రాజకీయాలు చేస్తూ పక్క రాష్ట్రాల్లో నివాసం ఉంటే ఎలా అని ప్రశ్నించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ భీమునిపల్లి లక్ష్మీదేవి, స్థానిక వైఎస్సార్‌సీపీ నాయకులు కమ్మక్క, చిన్న ఓబులేసు, మాధవ, కిరణ్, పుల్లయ్య, పెద్దరాజు, హరి, మైబు, కళ్యాణ్, సుదర్శన్, వెంకటేశ్వరరెడ్డి, శివ, జేసీఎస్ జిల్లా కోఆర్డినేటర్ కల్లూరు నాగేంద్రారెడ్డి, ఎంపీపీ శేఖర్ యాదవ్, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శులు పోరెడ్డి నరసింహారెడ్డి, లక్కిరెడ్డి పవన్‌రెడ్డి, ఆర్‌పీసీఏ మెంబర్ కాకర్ల నాగేశారెడ్డి, బంకా లక్ష్మిరెడ్డి, కౌన్సిలర్లు గరిశపాటి లక్ష్మీదేవి, వరికూటి ఓబుళరెడ్డి, జిలాన్, సత్యం, భూమిరెడ్డి వంశీధర్‌రెడ్డి, నాయకులు పగిడాల దస్తగిరి, వినోద్, మాజీ జెడ్పీటీసీ విజయభాస్కర్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షుడు కామిశెట్టి బాబు, పస్పుటి కాశయ్య, మీగడ చంద్ర తదితరులు పాల్గొన్నారు.

నేడు 9వ వార్డులో ఎన్నికల ప్రచారం

మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డులో ఆదివారం సాయంత్రం 4 గంటల నుంచి ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నట్లు వైఎస్సార్‌సీపీ పట్టణాధ్యక్షుడు కామిశెట్టి బాబు తెలిపారు. ఎన్జీఓ హోం వద్ద నుంచి ప్రచారాన్ని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాదరెడ్డి ప్రారంభిస్తారని పేర్కొన్నారు.

వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి


నరసాపురంలో జెడ్పీ హైస్కూల్ విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈఓ అనురాధ

కాశినాయన : పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు వంద శాతం ఉత్తీర్ణత సాధించాలని జిల్లా విద్యాశాఖాధికారి ఎం.అనురాధ తెలిపారు. శనివారం మండలంలోని నరసాపురం మోడల్ పాఠశాల, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆమె తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె ఉపాధ్యాయులు, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పదవ తరగతి ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించేందుకు ప్రతి విద్యార్థి కష్టపడి చదవాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అన్ని వసతులను ప్రభుత్వం కల్పించిందన్నారు. అనంతరం స్టడీస్‌పై విద్యార్థులతో సంభాషించారు. పాఠశాలలోని రికార్డులను పరిశీలించారు. ఆమె వెంట ఎంఈఓ నిర్మల, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కొండుశెట్టి, మోడల్ పాఠశాల ప్రిన్సిపల్ సౌజన్య, ఉపాధ్యాయులు ఉన్నారు.

పాఠశాల తనిఖీ

కలసపాడు : స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలను జిల్లా విద్యాశాఖాధికారి అనురాధ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించారు. తరగతులను పరిశీలించి విద్యార్థుల ప్రతిభను, సోషల్ ఎగ్జామ్ పేపర్లను పరిశీలించారు. పదవ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణత శాతం పెరిగేలా చూడాలని ప్రధానోపాధ్యాయురాలు మెర్సిమాలినికి సూచించారు. విద్యార్థులకు ప్రశ్నలు వేసి సరైన సమాధానాలు రావడంతో ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తలనీలాల వేలం

గోపవరం : శివరాత్రి సందర్భంగా నిర్వహించే మల్లెంకొండేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భక్తులు సమర్పించే తలనీలాలు రూ.4.53 లక్షలు పలికాయి. శనివారం బద్వేలు దేవదాయశాఖ కార్యాలయంలో ఈఓ శివయ్య, పర్యవేక్షణాధికారి ఎం.ఎస్.ప్రసాద్‌రావు ఆధ్వర్యంలో మల్లెంకొండేశ్వరస్వామి, లంకమల రామలింగేశ్వరస్వామి ఆలయాలకు సంబంధించి తలనీలాల సేకరణకు వేలంపాట నిర్వహించారు. మల్లెంకొండేశ్వరస్వామి ఆలయానికి సంబంధించి పెద్దగోపవరం గ్రామానికి చెందిన కోడూరుచెన్నకేశయ్య రూ.4.53 లక్షలకు పాట పాడి తలనీలాలు దక్కించుకున్నారు. అలాగే లంకమల రామలింగేశ్వరస్వామి ఆలయానికి సంబంధించి ప్రొద్దుటూరుకు చెందిన జె.సుబ్బయ్య రూ.85 వేలకు పాట పాడి తలనీలాలు దక్కించుకున్నారు. కార్యక్రమంలో మల్లెంకొండ, లంకమల ఆలయ కమిటీ చైర్మన్లు ఆర్.గోవిందరెడ్డి, ఎం.శంకర్‌రెడ్డిలు పాల్గొన్నారు.

మార్కెట్ రుసుం వేలం

మైదుకూరు : మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలో దినసరి కూరగాయల మార్కెట్ రుసుం వసూలు కోసం శనివారం నిర్వహించిన వేలంలో రూ.24.30 లక్షలు పలికింది. మున్సిపల్ చైర్మన్ మాచనూరు చంద్ర ఆధ్వర్యంలో కమిషనర్ జబ్బార్ మియా నిర్వహించిన ఈ వేలంలో కేశా వీరయ్య కూరగాయల మార్కెట్ రుసుం వసూలు హక్కును రూ.24.30 లక్షలకు పాడి దక్కించుకున్నారు. అదే విధంగా బస్టాండ్ గేటు కోసం నిర్వహించిన వేలంలో దాసరి నరసింహులు రూ.16.97 లక్షలకు పాడి గేటు రుసుం వసూలు హక్కును దక్కించుకున్నారు.

పల్స్ పోలియోను విజయవంతం చేయండి


ప్రొద్దుటూరు క్రైం : పల్స్‌పోలియో బ్యానర్‌ను ఆవిష్కరిస్తున్న అధికారులు

ప్రొద్దుటూరు క్రైం : మార్చి 3న జరగనున్న పల్స్‌పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జమ్మలమడుగు డివిజన్ స్థాయి అధికారి సుబ్రహ్మణ్యం తెలిపారు. స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో పల్స్‌పోలియో నిర్వహణపై శనివారం మండలస్థాయి టాస్క్‌ఫోర్స్ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన కల్లూరు, కామనూరు పీహెచ్‌సీల వైద్యాధికారులు శివప్రసాద్‌రెడ్డి, హనీఫ్‌బాబా మాట్లాడుతూ మండలంలో మార్చి 3వ తేదీన నిర్వహించనున్న పల్స్‌పోలియో కార్యక్రమంలో అప్పుడే పుట్టిన బిడ్డ నుంచి ఐదేళ్లలోపు పిల్లలకు పోలియో చుక్కలు వేయనున్నట్లు తెలిపారు. గ్రామాల్లోని అంగన్‌వాడి కేంద్రాలు, పాఠశాలలు, హెల్త్ సెంటర్లు కలిపి 74 చోట్ల పోలియో కేంద్రాల ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అనంతరం పల్స్ పోలియో బ్యానర్‌ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ రామాంజనేయరెడ్డి, సీహెచ్‌ఓ కృష్ణమ్మ, సూపర్‌వైజర్లు చంద్రకళ, బీఏ వరప్రసాద్, మాధవరెడ్డి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు ఈశ్వరి, కళావతి, డీఈఓ ప్రసన్న పాల్గొన్నారు.

చాపాడు : మార్చి నెల 3 నుంచి మూడు రోజుల పాటు నిర్వహించనున్న పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల వైద్యాధికారి డాక్టర్ రాజేష్‌కుమార్ అన్నారు. స్థానిక మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం పల్స్ పోలియో వాక్సినేటర్లకు అవగాహన సమావేశం నిర్వహించారు. మార్చి 3న పల్స్ పోలియో, 4, 5న ఇంటింటి సర్వే చేసి పుట్టిన బిడ్డ నుంచి 5 ఏళ్లలోపు పిల్లలందరికీ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు కావ్యమాధురి, ఓబులేసు, సీహెచ్‌ఓ మహదేవయ్య, ఎంపీహెచ్‌ఈఓ రాఘవయ్య, ఆశా నోడల్ ఆఫీసర్ సుకన్య, సూపర్‌వైజర్లు సరస్వతి, బాబుల్‌రెడ్డి, హెల్త్ అసిస్టెంట్లు భాస్కర్, రమేష్, నారాయణరెడ్డి, ఎంఎల్‌హెచ్‌పీలు, ఏఎన్‌ఎంలు, ఆశా, అంగన్వాడీ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సంత్ గురు రవిదాసు జయంతి


మాట్లాడుతున్న దండు వీరయ్య మాదిగ

ప్రొద్దుటూరు : ఏపీ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో శనివారం పట్టణంలో సంత్ గురు రవిదాసు 647వ జయంతిని ఘనంగా నిర్వహించారు. స్థానిక పాతబస్టాండ్‌లోని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళి అర్పించిన అనంతరం సంత్ గురు రవిదాసు చిత్రపటంతో మంగళవాయిద్యాల మధ్య ఊరేగింపుగా ఎన్జీఓ హోంకు చేరుకున్నారు. అక్కడ నిర్వహించిన సమావేశంలో ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు దండు వీరయ్య మాదిగ మాట్లాడుతూ ఉత్తరప్రదేశ్ రాష్ట్రం కాశీలో అంటరాని కులంలో జన్మించిన సంత్ గురు రవిదాసు చర్మకార వృత్తిని జీవనాధారం చేసుకుని జీవించారన్నారు. స్వామి జయంతి సందర్భంగా ఒంటిమిట్ట శ్రీకోదండరామస్వామి పుణ్యక్షేత్రంలో జాంబవంతుని మహా సంస్థానం ఏర్పాటు చేయాలని, ఒంటిమిట్ట చెరువులో 108 అడుగుల జాంబవంతుని విగ్రహం ఏర్పాటు చేయాలని తెలిపారు. ఇందుకు ప్రభుత్వం రూ.500 కోట్లు కేటాయించాలని కోరారు. శ్రీమాతంగ పీఠం ఉత్తరాధికారి నూకల రవీంద్రస్వామి, శ్రీబ్రహ్మంగారిమఠం చిలమకూరి పీఠాధిపతి డాక్టర్ సత్యానంద స్వామి, డప్పు, చర్మకారుల సంఘం రాష్ట్ర కన్వీనర్ నాగభూషణం మాదిగ, రాష్ట్ర ఉపాధ్యక్షుడు యల్లయ్య మాదిగ, రాష్ట్ర కార్యదర్శి ఎస్.బాలలక్షుమయ్య, మహిళా నాయకురాలు చెన్నమ్మ, రాధమ్మ, బాలనరసింహులు, బాలయ్య, నరసింహులు, కృష్ణయ్య, అంజనయ్య తదితరులు పాల్గొన్నారు.

'మహిళలకు చంద్రబాబు ఏ మేలు చేయలేదు'


సమావేశంలో మాట్లాడుతున్న నాగార్జునరెడ్డి

పోరుమామిళ్ల : చంద్రబాబు మాటలకు ఎలాంటి విలువ లేదని, చెప్పింది చేయడని, మహిళలు గతాన్ని ఓసారి గుర్తు చేసుకోవాలని పంచాయతీరాజ్ రూరల్ డెవలప్‌మెంట్ రాష్ట్ర సలహాదారు నాగార్జునరెడ్డి అన్నారు. శనివారం సభా భవనంలో జరిగిన ఆనిమేటర్స్ (వీఓఎల్), సీసీల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రతి మహిళను లక్షాధికారిని చేస్తానని, డ్వాక్రా రుణాలు నాలుగు విడతల్లో ఖాతాల్లో జమ చేస్తానని చెప్పిన జగనన్న మాట మీద నిలబడ్డారన్నారు. ఇప్పటికే మూడు విడతలు వేశారని ఈ నెలాఖరుకు నాలుగో విడత వేస్తారన్నారు. జీరో వడ్డీకే రుణాలు ఇచ్చారన్నారు. గతంలో ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు మహిళలకు ఏమీ చేయలేదన్నారు. జన్మభూమి కమిటీలతో ఆ పార్టీ వారికే మేలు చేశాడన్నారు. జగనన్న కులం, మతం, పార్టీలతో ప్రమేయం లేకుండా అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ మేలు చేశాడన్నారు. గతంలో వీఓలకు రూ. 3 వేలే వేతనం ఉండగా ఇప్పుడు రూ. 8 వేలు ఇస్తున్నారన్నారు. మళ్లీ జగనన్న ముఖ్యమంత్రి అయితే మీ వేతనాలు మరింతగా పెరుగుతాయని స్పష్టం చేశారు. అన్ని కుటుంబాలు ఆర్థికంగా బాగుపడాలంటే జగనన్న మళ్లీ 2024లో రావాలన్నారు. సమావేశంలో ఏపీడీ సుబ్బారెడ్డి, ఏపీయం పాల్గొన్నారు.

పేదల సొంతింటి కల సాకారం


ఇంటి పట్టాలు అందుకున్న లబ్ధిదారులతో మున్సిపల్ చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి

బద్వేలు అర్బన్ : రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాతనే పేదల సొంతింటి కల సాకారమైందని మున్సిపల్ చైర్మన్ వాకమళ్ళ రాజగోపాల్‌రెడ్డి పేర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 30వ వార్డులో ఇంటి స్థలాలు మంజూరైన పలువురు లబ్ధిదారులకు శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇంటి పట్టాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవరత్నాలు – పేదలకు ఇళ్లు పథకం ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా 31 లక్షల మంది పేద కుటుంబాలకు పక్కా నివాసాలను అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. వైఎస్సార్ జగనన్న కాలనీల రూపంలో ఏకంగా పట్టణాలే నిర్మితమవుతున్నాయని, ఎంతో మంది పేదలను సొంతింటి యజమానులుగా చేసి వారి కళ్ళల్లో ముఖ్యమంత్రి ఆనందాన్ని నింపారని అన్నారు. పేదల సొంతింటి కలను నెరవేర్చడంతోపాటు మహిళలకు విలువైన ఆస్తిని అందజేసిన ముఖ్యమంత్రి మరో అడుగు ముందుకేసి ఇళ్ళ స్థలాల రిజిస్ట్రేషన్ ప్రక్రియను కూడా ప్రారంభించారని, తద్వారా పేదలకు సర్వహక్కులతో లక్షల విలువైన ఆస్తి సొంతం కానుందని అన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ రామ్మోహన్, ఆయా వార్డుల ఇన్‌చార్జిలు చెన్నకృష్ణారెడ్డి, నారాయణరెడ్డి, సుబ్బారెడ్డి, రోశిరెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, మాజీ కౌన్సిలర్ అక్బర్, నియోజకవర్గ అధికార ప్రతినిధి వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్ ఎం.క్రిష్ణ, లబ్ధిదారులు పాల్గొన్నారు.

లోక్‌అదాలత్‌ను విజయవంతం చేయండి


మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి వై.జె.పద్మశ్రీ

బద్వేలు అర్బన్ : మార్చి 9న నిర్వహించే జాతీయ లోక్‌అదాలత్‌ను విజయవంతం చేసేందుకు పోలీసులు సహకరించాలని సీనియర్ సివిల్ జడ్జి వై.జె.పద్మశ్రీ, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి బి.గాయత్రిలు పేర్కొన్నారు. శనివారం స్థానిక కోర్టు ఆవరణలో కోర్టు పరిధిలోని అన్ని పోలీసుస్టేషన్ల పోలీసు అధికారులతో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు. కక్షిదారుల్లో అవగాహన పెంపొందించి ఎక్కువ కేసులు పరిష్కారమయ్యేలా కృషి చేయాలని కోరారు. దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న కేసులు, రాజీ పడటానికి అవకాశం ఉన్న కేసులు పరిష్కరించుకునేందుకు లోక్‌అదాలత్ మంచి వేదిక అని అన్నారు. సమావేశంలో మైదుకూరు డీఎస్పీ ఎస్.ఆర్.వంశీధర్‌గౌడ్, సీఐలు విక్రయసింహ, యుగంధర్, చిరంజీవి, ఆయా స్టేషన్ల ఎస్‌ఐలు, కోర్టు కానిస్టేబుళ్లు తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు


బి.కోడూరు : మాట్లాడుతున్న ఎంపీపీ చెన్నమ్మ


కలసపాడు : మాట్లాడుతున్న ఏపీఎం సుబ్బరాయుడు

బి.కోడూరు : రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని తాగునీటి సమస్య తలెత్తకుండా ఉండేందుకు అవసరమయ్యే అన్ని చర్యలు తీసుకోనున్నట్లు ఎంపీపీ కోడూరుచెన్నమ్మ తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ సభా భవనంలో ఎంపీడీఓ భాస్కర్‌రావు అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా ఎంపీపీ కోడూరుచెన్నమ్మ, జెడ్పీటీసీ దావీదు, మండల ఉపాధ్యక్షులు చంద్రశేఖర్‌రెడ్డి, మాధవరెడ్డిలు హాజరయ్యారు. ఈ సందర్భంగా మండలంలోని పలు మౌలిక వసతుల సదుపాయాలపై సంబంధిత అధికారులతో చర్చించారు. ముఖ్యంగా మండలంలో జరుగుతున్న వివిధ రకాల సంక్షేమ పథకాలైనటువంటి జగనన్న ఇళ్లు, విద్యుత్, రోడ్లు, వైద్యం, విద్య, పౌష్టికాహారం తదితర అంశాలపై చర్చించారు. ఇందుకు అవసరమైన ప్రణాళికను రూపొందించాలని వారు సూచించారు. మండల కేంద్రానికి ఆర్టీసీ బస్సున ఏర్పాటు చేయాలని మండల సమావేశంలో తీర్మానం చేయడం జరిగింది. ఇందుకు స్పందించిన ఆర్టీసీ ఇన్‌స్పెక్టర్ గురన్న బద్వేలు నుండి ఉదయం, సాయంత్రం రెండు పూటలా బస్సు సౌకర్యం ఏర్పాటు చేస్తామని తెలిపారు. సమావేశంలో సర్పంచ్ మునిరెడ్డి, ఎంపీటీసీలు, ఐసీడీఎస్ సీడీపీఓ, ఎంఈఓ రమేష్‌కుమార్, ఏపీఓ రాజా, ఏపీఎం సీతారామిరెడ్డి పాల్గొన్నారు.

పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు

కలసపాడు : రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకుని గ్రామాల్లో తాగునీటి ఎద్దడి నివారణకు అధికారులు, ప్రజాప్రతినిధులు చర్యలు చేపట్టాలని ఎంపీపీ బోదనబోయిన నిర్మలదేవి అన్నారు. శనివారం స్థానిక మండల పరిషత్ సభా భవనంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికీ పని కల్పించాలన్నారు. వేసవి రానుండటంతో కూలీలు తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఏపీఎం సుబ్బరాయుడు మాట్లాడుతూ డ్వాక్రా సంఘాల మహిళలు ప్రభుత్వం అందించే రుణాలను సద్వినియోగం చేసుకుని ఆర్థికాభివృద్ధి చెందాలని తెలిపారు. సమావేశంలో ఎంపీడీఓ, డిప్యూటీ తహసీల్దారు శివకుమార్, వ్యవసాయాధికారి జాకీర్‌షరీఫ్, పశువైద్యాధికారి వెంకటేశ్వర్‌రావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.